ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నాణ్యమైన విద్య ద్వారానే వికసిత భారత్ కల సాధ్యమవుతుందని, ఉపాధ్యాయులను గౌరవించే సమాజమే నిజమైన ప్రగతిశీల సమాజమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

2. శాసనాలు, సముద్ర వాణిజ్యం నుండి గణిత శాస్త్రం వరకు భారత్ తన సొంత వారసత్వాన్ని అధ్యయనం చేయడానికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు.

3. మానసిక ఆరోగ్యం అనేది ఒక వ్యక్తి సమగ్ర ఆరోగ్యంలో అత్యంత కీలక భాగమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు.

4. బొగ్గు, లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహకం కోసం రూపొందించిన పథకానికి ఎటువంటి దరఖాస్తులు రాలేదంటూ వెలువడుతున్న నివేదికలను బొగ్గు మంత్రిత్వ శాఖ ఖండించింది.

## EVE PREZ- TEACHERS AWARD

ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలో జరిగిన 'జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలు - 2026' ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. నాణ్యమైన విద్య ద్వారానే 'వికసిత భారత్' సాధ్యమవుతుందని, ఉపాధ్యాయులను గౌరవించే సమాజమే

నిజమైన ప్రగతిశీల సమాజమని రాష్ట్రపతి పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన సమాన అవకాశాల ఆశయాలను నెరవేర్చడానికి విద్య అత్యంత సమర్థవంతమైన సాధనమని ముర్ము చెప్పారు. ఉపాధ్యాయుల కృషి వల్లే ప్రాథమిక పాఠశాలల్లో డ్రాపౌట్ రేటు దాదాపు తగ్గడం పట్ల ముర్ము హర్షం వ్యక్తం చేశారు.

**BYTE- DROUPADI MURMU**

భారత్‌ను విజ్ఞాన శక్తిగా నిలపడంతో పాటు ప్రపంచానికే 'స్కిల్ క్యాపిటల్'గా తీర్చిదిద్దడమే దేశ ప్రధాన ప్రాధాన్యత అని రాష్ట్రపతి ముర్ము స్పష్టం చేశారు. విద్యావ్యవస్థకు పాఠశాల విద్య పునాది లాంటిదని , ప్రాథమిక స్థాయిలోనే పిల్లల మేధో , శారీరక, నైతిక వికాసంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా మహిళల విద్య , హక్కుల కోసం కృషి చేసిన సావిత్రీబాయి ఫూలే సేవలను స్మరించుకున్నారు.

**BYTE- DROUPADI MURMU**

ఈ కార్యక్రమంలో భాగంగా 27 రాష్ట్రాలు, 7 కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన 48 మంది పాఠశాల ఉపాధ్యాయులకు రాష్ట్రపతి జాతీయ అవార్డులను ప్రదానం చేశారు. వీటితో పాటు ఉన్నత విద్యా సంస్థలు , పాలిటెక్నిక్ కళాశాలలకు చెందిన మరో 21 మంది అధ్యాపకులకు కూడా అవార్డులు అందించారు. ఈ వేడుకలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, సహాయ మంత్రులు జయంత్ సింగ్ , డాక్టర్ సుకాంత మజుందార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

NSD

**PM PREZ ARTICLE**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాసిన ఒక వ్యాసాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ సామాజిక మాధ్యమం లో ఈరోజు పంచుకున్నారు. మానవాళిని తీర్చిదిద్దడం, స్వతంత్ర ఆలోచనా విధానాన్ని , జిజ్ఞాసను ప్రోత్సహించడం వంటి బోధనలోని బాధ్యతను ఈ వ్యాసం తెలియజేస్తుందని మోదీ పేర్కొన్నారు. సాంస్కృతిక వారసత్వం, శాస్త్రీయ

దృక్పథం, పర్యావరణ పరిరక్షణ, దేశం ముందు అనే భావనలను పాటిస్తూ ఉత్తమ పౌరులుగా ఎదిగేలా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని రాష్ట్రపతి ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారని ప్రధానమంత్రి తెలిపారు.

NSD

**SITARAMAN**

శాసనాలు, సముద్ర వాణిజ్యం నుండి గణిత శాస్త్రం వరకు భారత్ తన సొంత వారసత్వాన్ని అధ్యయనం చేయడానికి , పునరుద్ధరించుకోవడానికి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన వార్షిక చరిత్ర పురస్కార ప్రదానోత్సవంలో మంత్రి ప్రసంగిస్తూ... వలసవాద విముక్తి అంటే చారిత్రక జ్ఞానాన్ని విస్తరించడం, మరిన్ని భాషలను తీసుకురావడం , దేశ చరిత్రను విశ్లేషించడంలో నిపుణుల బృందాలకు అవకాశం కల్పించడం అని సీతారామన్ అన్నారు.

NSD

**VP VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ రేపటి నుండి నాలుగు రోజుల పాటు అస్సాం, మేఘాలయ, మణిపూర్ అరుణాచల్ ప్రదేశ్‌లలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, ఉపరాష్ట్రపతి చారిత్రక, సామాజిక జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలను సందర్శించడంతో పాటు , పలు విద్యా , సాంస్కృతిక ప్రజా కార్యక్రమాలలో పాల్గొంటారు. మొదటి రోజు , ఉపరాష్ట్రపతి అస్సాంలోని గౌహతిలో గతంలో కన్యా మహావిద్యాలయంగా పిలువబడిన గీతానగర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు హాజరవుతారు. అనంతరం , గౌహతిలోని శ్రీమంత శంకరదేవ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం - SSUHS స్నాతకోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. షిల్లాంగ్ లోని సోసో థామ్ ఆడిటోరియంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమానికి హాజరవుతారు. సెప్టెంబర్ 8న, ఉప రాష్ట్రపతి ఇంఫాల్‌ను సందర్శిస్తారు. మోయిరాంగ్‌లోని ఐఎన్ఏ మ్యూజియం , యుద్ధ స్మారక చిహ్నాన్ని, అలాగే ఇంఫాల్‌లోని సైనిక్ పాఠశాలను సందర్శిస్తారు.

NSD

**SURYAKANTH**

విభేదాలను సామరస్యంగా పరిష్కరించడం , చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసే విధానాల ప్రాముఖ్యతను భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈరోజు తెలిపారు. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ ప్రధాన న్యాయమూర్తుల సదస్సులో భాగంగా, ప్రధాన న్యాయమూర్తి ఈరోజు బ్రిక్స్ సభ్య దేశాలు , భాగస్వామ్య దేశాల ప్రతినిధి బృందాలను ఉద్దేశించి ప్రసంగించారు. సకాలంలో, న్యాయం అందించడం సమస్యకు పరిష్కారం చూపడం అవసరమని ఆయన చెప్పారు. ఎలాంటి వివక్ష , అడ్డంకులు లేకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, పరిశోధకులకు ప్రవేశం కల్పించే అత్యంత ప్రముఖ విద్యా కేంద్రంగా నలంద విశ్వవిద్యాలయం ఒకప్పుడు ఎలా ఉండేద ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈరోజు జరిగిన సమావేశంలో బ్రెజిల్ సుప్రీం ఫెడరల్ కోర్టు అధ్యక్షుడు లూయిజ్ ఎడ్సన్ ఫాచిన్, చైనా ప్రధాన న్యాయమూర్తి జాంగ్ జున్ తదితరులు కూడా ప్రసంగించారు. మధ్యవర్తిత్వంపై జరిగిన ఒక సెషన్‌లో మాట్లాడుతూ , దేశాల మధ్య వాణిజ్యం పెరుగుతున్న కొద్దీ, వ్యాపారాలకు సమర్థవంతమైన , విశ్వసనీయమైన, విభిన్న చట్టపరమైన , ఆచరణయోగ్యమైన వివాద పరిష్కార వ్యవస్థలు అవసరమవుతాయని జస్టిస్ సూర్య కాంత్ పేర్కొన్నారు.

NSD

**ANUPRIYA- MENTAL HEALTH CONCLAVE**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన 'మెంటల్ హెల్త్ ఆఫ్ యంగ్ ఇండియా ' సదస్సులో ప్రసంగించారు. మానసిక ఆరోగ్యం అనేది ఒక వ్యక్తి సమగ్ర ఆరోగ్యంలో అత్యంత కీలక భాగమని , అది వారి పనితనంతో పాటు జీవన ప్రమాణాలతో కూడా ముడిపడి ఉంటుందని తెలిపారు. దేశ జనాభాలో నాలుగో వంతు ఉన్న యువత , కౌమారదశలో వారి ఆరోగ్యమే భవిష్యత్తులో భారత ప్రగతి దిశను నిర్ణయిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ వయ స్సు వారిలో మానసిక సమస్యలు వేగంగా పెరగడం తీవ్ర ఆందోళనకరమని, దీనిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం 'జాతీయ మానసిక ఆరోగ్య

కార్యక్రమాన్ని' వేగవంతం చేసిందని వెల్లడించారు. పౌరులందరికీ 24 గంటలూ ఉచితంగా మానసిక ఆరోగ్య సలహాలు అందించేందుకు 'టెలి-మానస్' హెల్ప్ లైన్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు.

NSD

**HM-GOA VISIT:**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గోవాలో పర్యటించనున్నారు. అమిత్ షా అధ్యక్షతన హోంమంత్రిత్వ శాఖలోని వివిధ విభాగాలకు చెందిన గోవా సంబంధిత అంశాలపై రేపు నిర్వహించే విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొంటారు. రేపు సాయంత్రం 'అటల్ భవన్' వద్ద నూతనంగా నిర్మించిన బీజేపీ రాష్ట్ర కార్యాలయ భవనాన్ని అమిత్ షా ప్రారంభిస్తారు. అలాగే పార్టీ రాష్ట్ర కోర్ కమిటీ సమావేశానికి కూడా అమిత్ షా అధ్యక్షతన వహిస్తారు.

**NSD**

**REV. COAL MINISTRY- NOTIFICATION**

బొగ్గు, లిగ్నైట్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టుల ప్రోత్సాహకం కోసం రూపొందించిన 37 వేల 500 కోట్ల రూపాయల పథకానికి ఎటువంటి దరఖాస్తులు రాలేదంటూ వెలువడుతున్న నివేదికలను బొగ్గు మంత్రిత్వ శాఖ ఖండించింది. ఇవి అసత్యమైనవని , గడువుకు ముందే అంచనా వేసేలా ఉన్నాయని స్పష్టం చేసింది. మొదటి విడత దరఖాస్తుల గడువు సోమవారం వరకు అందుబాటులో ఉందని, ఆ గడువు ముగిసిన తర్వాతే మొత్తం దరఖాస్తుల సంఖ్యపై స్పష్టత వస్తుందని తెలిపింది. ఇప్పటికే ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా 'తాల్చేర్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్' - NTPC సంస్థలు తమ దరఖాస్తులను సమర్పించినట్లు వాటాదారుల ద్వారా సమాచారం అందిందని మంత్రిత్వ శాఖ వివరించింది. అందువల్ల ఈ పథకానికి "దరఖాస్తుదారులు ఎవరూ లేరు" అని ప్రచారం చేయడం అవాస్తవమని పేర్కొంది.

NSD

**NHAI**

కేరళలోని త్రిసూర్‌లో నిన్న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మంది కళాశాల విద్యార్థుల కుటుంబాలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ - NHAI ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. తమిళనాడులోని దిండిగల్ నుండి వస్తున్న విద్యార్థుల కారు, రోడ్డు నిర్మాణ పనులు ట్రాఫిక్ మళ్లింపు పనులు జరుగుతున్న ప్రాంతంలో నిలిపి ఉంచిన ఒక ట్రక్కును ఢీకొట్టింది. కాగా ఈ ఘటనకు ముందే ఆ ప్రదేశంలో సమగ్ర భద్రతా చర్యలు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసినట్లు NHAI స్పష్టం చేసింది. ప్రమాదానికి కొద్దిసేపటి ముందు వాహనం అధిక వేగంతో ప్రయాణించిందని , అదే సమయంలో హై-స్పీడ్ లేన్‌లో ఒక ట్రక్కు నిబంధనలకు విరుద్ధంగా నిలిపి ఉంచిదని ప్రాథమిక CCTV దృశ్యాలు సూచిస్తున్నాయి. పోలీసులు, ఇతర సంబంధిత అధికారులు చేపట్టిన విచారణకు పూర్తి సహకారం అందిస్తామని కూడా NHAI ప్రకటించింది.

NSD

**NEPAL FLOODS**

నేపాల్ లో ఆకస్మిక వరదల వల్ల మరణించిన వారి సంఖ్య 1,344కి చేరింది. ఎనిమిది జిల్లాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతుండగా, ఇప్పటి వరకు 13 వేల మందికి పైగా బాధితులను సురక్షితంగా రక్షించారు. కాగా, దాదాపు 5 వేల మంది ఇప్పటికీ గల్లంతయ్యారు. నువాకోట్ జిల్లాలో నాలుగంతస్తుల భవనం శిధిలాల కింద 10 రోజుల పాటు చిక్కుకుపోయిన 60 ఏళ్ల వృద్ధురాలిని సహాయక బృందాలు ప్రాణాలతో బయటకు తీసి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించాయి. తీవ్రంగా దెబ్బతిన్న, శరీర భాగాలుగా లభ్యమవుతున్న మృతదేహాలను గుర్తించేందుకు నేపాల్ ప్రభుత్వం DNA పరీక్షలను ప్రారంభించింది. ఇప్పటి వరకు కేవలం 96 మృతదేహాలను మాత్రమే గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

NSD

**BJP PRESS CONFERENECE**

తెలంగాణలో ఒక మహిళా మంత్రిని పదవి నుంచి తొలగించడం అన్యాయమని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ సుధాన్షు త్రివేది పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ… ఈ అంశంపై కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీ,

మల్లికార్జున ఖర్గేలు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. అలాగే జార్ఖండ్‌లో చోటుచేసుకున్న ప్రశ్నాపత్రాల లీకేజీ ఉదంతాన్ని ప్రస్తావిస్తూ... ఇది కేవలం పేపర్ లీక్ మాత్రమే కాదని, దోపిడీ అని ఆరోపించారు. జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలపై జరుగుతున్న విచారణలో స్ట్రాంగ్ రూమ్‌లు తెరవడం, ప్రశ్నాపత్రాలను ట్యాంపరింగ్ చేయడం వంటి అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయని సుధాన్షు త్రివేది తెలిపారు.

NSD

**JITENDRA SINGH**

ఉద్యోగులకు, వారి కుటుంబాలకు సేవా నిబంధనలు మరింత అనుకూలంగా ఉండేలా చేయడానికి నిరంతర కృషి చేయాలని సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ పిలుపునిచ్చారు. ఈరోజు న్యూఢిల్లీలో సీఎస్ఎస్ షీల్డ్ పథకం ప్రారంభోత్సవం సందర్భంగా సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ ఫోరం -సీఎస్ఎస్ నిర్వహించిన ఒక కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేంద్ర సింగ్ మాట్లాడుతూ ... ప్రభుత్వ సేవా వ్యవస్థలు ఉద్యోగులు, వారి కుటుంబాల అవసరాలకు మరింత అనుకూలంగా ఉండేలా మంత్రిత్వ శాఖ చేస్తున్న విస్తృత ప్రయత్నాలను ఈ కార్యక్రమం ప్రతిఫలిస్తోందని చెప్పారు.

NSD

BISHAL EP-I 05.09.2026

**EVE PREZ- TEACHERS AWARD**

President Droupadi Murmu today said that a Viksit Bharat will only be possible with quality education. Addressing the National Teachers Award ceremony 2026 in New Delhi on the occasion of Teachers Day, the President said that a society that respects their teachers is a progressive society in right terms. She asserted that education is the most effective means of realizing the ideal of equality of opportunity enshrined in our Constitution. She said that the achievement of negligible primary school dropout rate, has been made possible through the efforts of teachers.

BYTE- DROUPADI MURMU

President Murmu added that academic excellence, skill development and entrepreneurship plays a crucial role in the development of the nation.

The President noted that Establishing India as the Skill Capital of the World, alongside becoming a Knowledge Power is the priority of the country. Highlighting the importance of knowledge as the greatest source of power, she said that education empowers individuals to think independently, make informed decisions and contribute meaningfully to the progress of the nation. The President said that dedicated teachers are the frontline nation builders.

BYTE- DROUPADI MURMU

The President also recalled Savitribai Phule’s pivotal role in advancing women's rights and education. President Murmu said that school education forms the foundation of education system. She added that by diligently focusing on the intellectual, physical, and moral development of children in the early grades, teachers can prepare future generations of excellent students and dutiful citizens.

BYTE- DROUPADI MURMU

The President underlined that many students come from economically disadvantaged families, who are first-generation learners, or who transition from ordinary village schools to large city schools. She said some are naturally shy, some possess immense talent but lack self-confidence and some are children with special needs. She noted that it is the special responsibility of teachers to instill confidence in them and uplift all such students who, for any reason, feel a sense of inadequacy.

BYTE- DROUPADI MURMU

President Murmu today conferred the National Teachers Awards. 48 selected school teachers from 27 States, seven Union Territories and six Organizations of the Central Government received the awards. The President also presented National Awards to 21 teachers and faculties of Higher Education Institutions and polytechnics. Twelve teachers and faculties from central Higher Education Institutions, five from state universities including three government and two private colleges and four from polytechnics including two government and two private polytechnics, have been selected for the Awards. Short documentaries on each awardee depicting the exemplary work done by them were showcased at the event. Union Education Minister Pralhad Joshi, Ministers of State for Education Jayant Singh and Dr Sukanta Majumdar, Secretary School Education T K Anil Kumar, Secretary Higher Education Dipti Gaur Mukherjee and Secretary Skill Development and Entrepreneurship Debashree Mukherjee

were present on the occasion.

<><>ANUPAM/SHIVANG/1549 HRS

**BISHAL** **EP-I** **05.09.26**

**ANUPRIYA- MENTAL HEALTH CONCLAVE**

Minister of State for Health and Family Welfare Anupriya Patel today said that mental health is an essential part of overall health and well-being, and is closely linked to productivity and quality of life. Addressing the Mental Health of Young India Conclave organized by a news magazine in New Delhi, she noted that youth and adolescents constitute one-fourth of India's population, and their good health will determine the direction of the country's progress in the future. Ms Patel highlighted that the rapidly increasing mental illnesses in this demographic is a matter of serious concern. She noted that the Government has accelerated the National Mental Health Programme to address this challenge. The Minister pointed out that arrangements for mental health awareness and screening have been made at Ayushman Arogya Mandirs. Additionally, a new initiative, the Tele-MANAS helpline, has been introduced and is available to everyone round the clock. Ms Patel urged the society as a whole to unite to tackle this challenge and to raise awareness about mental health along with contributing in breaking the associated social stigma.

**BYTE- ANUPRIYA PATEL**

**<><>ARZOO/SUPARNA/1826HRS**

**NEPAL FLOODS**

The death toll from the devastating flash floods in Nepal has risen to 1,344. Rescue operations are underway in eight affected districts, while around 5,000 people remain missing. More than 13,000 people have been rescued so far. In Nuwakot district, a 60-year-old woman was rescued alive after being trapped for 10 days under the debris of a four-storey house. She was shifted to hospital for treatment. Nepal has begun using DNA testing to identify victims, as many bodies have been severely damaged or recovered in parts. So far, only 96 bodies have been identified and handed over to their families.

**CJI**

Chief Justice of India, Justice Surya Kant today emphasised on the importance of the culture of healthy disagreement and deliberation. As a part of the ongoing BRICS Chief Justices' Forum in New Delhi, Justice Suryakant addressed the delegations from BRICS Member States and Partner Countries. He emphasised that timely and predictable delivery of justice is necessary. Justice Suryakant reminded how Nalanda University used to be the most eminent educational centre where students and researchers from all over the world used to be admitted without any discrimination or barriers. He added that BRICS should also be known as the living Nalanda University.

**<><><>**

**SITHARAMAN**

Finance Minister Nirmala Sitharaman has said, India is increasingly confident in studying and reclaiming its own heritage, from inscriptions and maritime trade to mathematics. Addressing Annual History Prize Awards Ceremony and the Dr SL Bhyrappa Memorial Lecture in New Delhi today, the Finance Minister said, decolonisation should mean expanding the historical archive, bringing in more languages and giving a wider circle of scholars a voice in interpreting the country's past. She said, India is now self-assured and no longer waits for anyone else's permission to study and understand its own heritage.

**SANJIO DP-I 05.09.2026**

**REV. COAL MINISTRY- NOTIFICATION**

The Ministry of Coal has dismissed the reports claiming that the 37 thousand 500 crore rupees Scheme for Promotion of Surface Coal and Lignite Gasification Projects has received no applications, calling such reports premature and factually incorrect. The Ministry said the first-round application window remains open **till Monday**, and the number of applications can only be assessed after the deadline. The Ministry added that, based on discussions with stakeholders, it has been informed that Talcher Fertilisers Limited and NTPC Limited have already submitted their applications through the online portal, making the assertion that the scheme has received "no takers", factually incorrect.

**<><><> VISHNU/1312**

**SANJIO DP-I 05.09.2026**

**BJP PRESS CONFERENECE**

BJP National Spokesperson Dr Sudhanshu Trivedi has termed the removal of a woman minister in Telangana as an act of injustice. Addressing a press conference in New Delhi, Dr Trivedi questioned the silence of Congress leaders Rahul Gandhi and Mallikarjun Kharge on the issue.

**BYTE - DR SUDHANSHU TRIVEDI**

Referring to the paper leak in Jharkhand, he alleged that it was not merely a paper leak but a paper loot. Dr Trivedi said that the investigation into the Jharkhand Public Service Commission examination has revealed irregularities, including the breaking open of strong rooms and tampering with question papers.

**<><>NITIKA/VISHNU/1313**